
## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

# పేదింటి ఆడబిడ్డలకు వరం



వివరాలు 7లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 14, నవంబర్ 2025
www.prajajyothinews.com




## ప్రజా ఉద్యమంగా మారినప్పుడే బీసీలకు..

# 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం

### - మధు యాష్కిగౌడ్

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి రిజర్వేషన్ల ఆవశ్యకతపై అన్ని వర్గాలలో చైతన్యం నింపి ప్రజా ఉద్యమంగా మార్చినప్పుడే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమవుతాయని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలన్న డిమాండ్ తో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో 'బీసీల ధర్మపోరాట దీక్ష' ను గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ లో నిర్వహించారు. మధుయాష్కి దీక్ష కార్యక్రమానికి హాజరై తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల ఉద్యమం గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయికి చేరాలని విద్యార్థులు, యువత, టీచర్లు, డాక్టర్లు, లాయర్లు ఇలా అన్ని వర్గాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆవశ్యకతపై ప్రజా చైతన్యాన్ని వివరాలు 2లో..

## ఓల్డ్ బోయినపల్లి కోయ బస్తీలో తాగు నీరు వృధా.

**- రోడ్ పైన పారుతున్న మంచినీరు**

**- పట్టించుకోని అధికారులు**



బోయినపల్లి,నవంబర్ 13. (ప్రజా జ్యోతి): ఓల్డ్ బోయినపల్లి లోని కోయబస్తి లో మంచినీటి పైప్లైన్. మ్యాన్ హోల్ నుండి గత కొన్ని రోజులుగా మంచినీరు లీకేజీ అవుతుంది. దీంతో నీరంతా రహదారిపై పారు తున్నా సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు వివరాలు 4లో..

## మధుమేహంతో జాగ్రత్తగా ఉండాలి

- మధుమేహంలో తెలంగాణ నాలుగో స్థానం
- ఈ రోగుల్లో 80 శాతం మందికి రక్తపోటు కూడా
- జయంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శరత్ చంద్ర

వివరాలు 4లో..



# ప్రజా ఉద్యమంగా మారినప్పుడే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం

### - మధు యాష్కిగౌడ్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** రిజర్వేషన్ల ఆవశ్యకతపై అన్ని వర్గాలలో చైతన్యం నింపి ప్రజా ఉద్యమంగా మార్చినప్పుడే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమవుతాయని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలన్న డిమాండ్ తో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో 'బీసీల ధర్మపోరాట దీక్ష' ను గురువారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ లో నిర్వహించారు. మధుయాష్కి దీక్ష కార్యక్రమానికి హాజరై తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల ఉద్యమం గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయికి చేరాలని విద్యార్థులు, యువత, టీచర్లు, డాక్టర్లు, లాయర్లు ఇలా అన్ని వర్గాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆవశ్యకతపై ప్రజా చైతన్యాన్ని కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలను కలిసి మద్దతు కోరి, పార్లమెంటులో బిల్లు పెట్టేందుకు మోడీ ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు. ఇప్పుడు ఉద్యమాల రూపం మారిందని, సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకొని రిజర్వేషన్ల సాధన కోసం ప్రజా ఉద్యమాన్ని నిర్మిద్దామని



పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కీ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్ కలిసి బీసీ జేఏసీ నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్ గుజ్జ కృష్ణ తదితర నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

# మధుమేహ ముప్పు పెరుగుతోంది

### - అంతర్జాతీయ మధుమేహ దినోత్సవం
### - డా.కృష్ణా రెడ్డి తాడూరి
### కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్,
### కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్



**శేరిలింగంపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా, ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించిన అంశం "ప్రతి ఒక్కరిలో మధుమేహ నియంత్రణ అనే దానితో ముందుకు వెళ్తున్నారు. ఈ అంశం, మధుమేహంతో జీవిస్తున్న ప్రతి ఒక్కరికీ సమగ్ర వైద్యం, సహాయక వాతావరణం, ఆరోగ్యాన్ని, నియంత్రణను ప్రోత్సహించే విధానాలు అందుబాటులో ఉండాలనే సందేశాన్ని అందిస్తోంది. భారతదేశంలో మధుమేహం పెరుగుతోంది. 2025లో యువ వయస్సు వెలువడిన ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో 40 ఏళ్ల లోపు వయస్సు గల వ్యక్తుల్లో 17.2% మందికి టైప్%-%2 మధుమేహం ఉందని తేలింది. వీరిలో పురుషులలో 10.6%, మహిళల్లో 6.5% మందికి ఈ వ్యాధి కనిపించింది. వయస్సు పెరిగేకొద్దీ మధుమేహం ప్రబలంగా పెరుగుతూ, ముఖ్యంగా 36%-%40 సంవత్సరాల వయస్సు గలవారిలో అత్యధికంగా పెరిగింది. కోవిడ్ ప్రభావం కూడా గణనీయమే కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రజలలో శారీరక చురుకుదనం తగ్గిపోవడం, నిద్రలో అంతరాయం, అనారోగ్యకరమైన ఆహార అలవాట్లు పెరగడం వంటి మార్పులు చోటుచేసుకుంటాయి. చేసుకున్నాయి. ఈ మార్పులు ముఖ్యంగా యువతలో మధుమేహ ప్రమాదాన్ని మరింత పెంచుతాయి. దక్షిణాసియన్లలో జన్యుపరమైన ప్రభావం జీవనశైలి కారణాలు మన దక్షిణాసియాలలో జన్యుపరమైన మధుమేహ ప్రాధాన్యత ఉన్నదే కాకుండా, తీవ్రమైన ఉద్యోగ జీవితం, ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవ డం, యువతో స్థూలకా యం పెరగడం అంశాలు కలిసి యువతలో మధుమేహం ముప్పును పెంచుతున్నాయి. ప్రతి దశలోనూ మధుమేహంపై శ్రద్ధ అవసరం మనం జీవితంలో ప్రతి దశలో మధుమేహాన్ని జాగ్రత్తగా చూడాలి". యువ వయస్సులోనే అధిక ప్రమాద గల వర్గాలను స్క్రీనింగ్ చేయడం ద్వారా తొందరగా గుర్తించడం చాలా ముఖ్యం. ఒకసారి మధుమేహం నిర్ధారణ అయిన తర్వాత, గుండెపోటు, బ్రెయిన్‌స్ట్రోక్, కాళ్ల తొలగింపు (అంప్యుటేషన్), కంటి వ్యాధులు, మూత్రపిండ వైఫల్యం, నరాల నష్టం వంటి గుంటతలను నివారించడంపై దృష్టి పెట్టాలి.

# బాల్య వివాహాల నిర్మూలన కై అవగాహన కార్యక్రమం

### - ఐసిడిఎస్ సూపర్ వైజర్ కోమల బాయి
### శేరిలింగంపల్లి ఆదిత్య నగర్ సెక్టార్

**శేరిలింగంపల్లి, (ప్రజాజ్యోతి):** నవంబర్ 13 పురాతన కాలం నుండి బాల్య వివాహం ఆచరించబడుతోంది, చిన్నపిల్లలు, టీనేజర్లు వారి శారీరక, మానసిక పరిపక్వతకు ముందే వివాహం చేసుకుంటారు. కొంతమంది తల్లిదండ్రులు బాల్య వివాహానికి అంగీకరించడానికి అనేక కారణాలు ఉన్నాయని ఐసిడిఎస్ సూపర్ వైజర్ కోమల బాయి శేరిలింగంపల్లి ఆదిత్య నగర్ సెక్టార్ తెలిపారు. మియాపూర్ డివిజన్ మక్తా మహబూబ్ పేట్ పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొన్ని కారణాలు ఆర్థిక అవసరం, వారి కుమార్తెలకు పురుషుల రక్షణ, పిల్లలను కనడం లేదా అణచివేసే సాంప్రదాయ విలువలు, నిబంధనలు కావచ్చు. యునిసెఫ్ ప్రకారం, బాల్య వివాహం అనేది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయి లేదా అబ్బాయి వివాహంగా నిర్వచించబడింది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వివాహం చేసుకున్నట్లుగా భాగస్వామితో నివసించే అధికారిక వివాహాలు, అనధికారిక సంఘాలను సూచిస్తుంది. భారతదేశంలో, బాల్య వివాహ నిషేధ చట్టం, 2006 ప్రకారం.. ఒక పిల్లవాడిని పురుషుడు ఇరవై ఒక్క సంవత్సరాలు పూర్తి చేయని వ్యక్తి. స్త్రీ పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి చేయని వ్యక్తి"గా నిర్వచించారు. చట్టబద్ధమైన వయస్సు పరిమితి కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మధ్య జరిగే ఏదైనా వివాహం చెల్లదని, చెల్లదని కూడా ఈ చట్టం ప్రకటిస్తుంది. మైనర్ల మధ్య బాల్య వివాహాలను అనుమతించడం లేదా



నిర్వహించడం లేదా పెద్దలతో మైనర్లను వివాహం చేసుకోవడం వంటి వివిధ నేరాలకు కూడా ఈ చట్టం శిక్షలను అందిస్తుంది. అయినప్పటికీ, దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు ఇప్పటికీ విస్తృతంగా ఉన్నాయి. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార?ండ్, ఛత్తీస్ గఢ్, బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు వంటి రాష్ట్రాలు ఇప్పటికీ మహిళల సగటు వివాహ వయస్సు చట్టబద్ధమైన పద్దెనిమిది కంటే తక్కువగా ఉన్నాయి. బాల్యవివాహాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు కూడా అధిక జనాభా కలిగి ఉన్నాయి. భారతదేశంలో బాల్యవివాహాలు జనాభా నియంత్రణకు తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉన్నాయి. ఎందుకంటే కౌమారదశలో ఉన్న వధువులకు అధిక సంతానోత్పత్తి, అనేక అవాంఛిత గర్భాలు ఉండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం లోశేరిలింగంపల్లి ప్రాజెక్ట్ ఆదిత్య నగర్ సెక్టార్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కోమల్ బాయ్, జెడ్ పి ఏచ్ ఎస్ ఏచ్ ఏం, శ్రీకాంత్, భాగ్య రేఖ, టీచర్స్, ఐ సి పి ఎస్ సరస్వతి, అశ్రీత ఎన్ జి ఓస్ శ్వేత, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గోపాల్ ముదిరాజ్ గారికి ఘన సన్మానం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ గారికి దుర్గా నగర్ కాలనీ కార్యవర్గ సభ్యులు అందరూ కూడా కలిసి శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ యొక్క కార్యక్రమంలో దుర్గా నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వంగ జగన్నాథరెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి బూరం వెంకటేష్ సుబ్బురు సందీప్ కుమార్ సల్వాడి సతీష్ రవి ప్రశాంత్ చారి బుచ్చిరెడ్డి మరియు కాలనీ కార్యవర్గ సభ్యులందరూ కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు

## కురుమూర్తి స్వామి వారి సేవలో స్పీకర్ గడ్డం ప్రసాద్, అనిల్ కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** కురుమూర్తి స్వామి ఆశీస్సులు ప్రజా ప్రభుత్వంపై ఉండాలని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బ్రహ్మోత్సవం సందర్భంగా స్పీకర్ తో పాటు మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం స్పీకర్ విలేకరులతో మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో ఆ భగవంతుడు ముఖ్యమంత్రి, ప్రజా ప్రభుత్వం కి శక్తి ప్రసాదించాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు రెండోవ సారి అధికారంలోకి రావాలని కోరినట్లు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంకి విచ్చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్, అనిల్ కుమార్ యాదవ్ లను టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ నివాసంలో స్థానిక ఎంఎల్ఏ జీఎంఆర్ సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మేఘ రెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నాయకులు గురు ప్రసాద్ జన్మదిన వేడుకలు

### శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య



**కూకట్ పల్లి, నవంబర్ 13, (ప్రజా జ్యోతి):** మేడ్చల్ జిల్లా బీజేపీ స్వచ్ఛ భారత్ కన్వీనర్, కెపిహెచ్బి 114 డివిజన్ కన్వీనర్ గురు ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు కెపిహెచ్బిలోని సిబిసిఐడి బీఆర్ మెడోస్ లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు హాజరై శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ ప్రజా సేవలో ఆయన చూపిస్తున్న చురుకుదనం, యువ కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుందని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్థానికులు భారీ సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**-బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒక్కరేషన్ కార్డు ఇచ్చిన పాపానపోలేదు**

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) :** అభివృద్ధి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోగల బేగంపేట డివిజన్ లో బాలాజీ ప్రశాంత్ మనోహర్ లా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని గురువారం బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఎగుర వేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. సిటీ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒక్కరేషన్ కార్డు ఇచ్చిన పాపానపోలేదన్నారు. ప్రభుత్వం చేపట్టి ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద మొత్తంలో వారసత్వంగా వచ్చినా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి వెనుకంజ లేనేలేదన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్, నర్సింగ్ రావు, విశాల్, జ్ఞానేశ్వర్ ,దయానంద్, పర్వేజ్ ,అలీ ,అరుణ్, బాలకృష్ణ, అడ్డు, నసీర్, అత్తర్, రమాదేవి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1 నుంచి ఇండియన్ పికిల్‌బాల్ లీగ్ పోటీలు

**హైదరాబాద్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) :** దేశంలో తొలి అధికారిక పికిల్‌బాల్ లీగ్(ఐపీబీఎల్) పోటీలు డిసెంబర్ 1, 7 తేదీల్లో న్యూ ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతాయని ఇండియన్ పికిల్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యవీర్ సింగ్ భుల్లార్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ లీగ్‌కు ఇండియన్ పికిల్‌బాల్ అసోసియేషన్(ఐపీఏ) అనుమతితో పాటు క్రీడా, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ గుర్తింపు లభించిందని తెలిపారు. తొలి ఎడిషన్‌లో దేశ, విదేశాలకు చెందిన మేటి, వర్ధమాన క్రీడాకారులతో కూడిన జట్లు తలపడతాయని తెలిపారు. వారం రోజుల పాటు రౌండ్-రాబిన్, నాకౌట్ ఫార్మాట్‌లో మ్యాచ్‌లు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వనున్నాయని తెలిపారు. టైమ్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ జైన్ మాట్లాడుతూ ఈ కొత్త లీగ్ ప్రారంభంతో దేశ ప్రతిభను ప్రపంచానికి చూపించడానికి గొప్ప అవకాశం అన్నారు.

## వృధాగా మంచినీరు.. పట్టించుకోని అధికారులు



**తలకొండపల్లి నవంబర్13 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ముఖ్య కూడలి నుండి కర్క్యాస్ తండాకు వెల్లే మార్గ మధ్యలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజై మంచినీరు వృధాగా పోతుంది. ఇట్టి విషయంపై వాహన, మరియు స్థానిక చోదకులు అధికారులకు తెలిపిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరి స్తునా రని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీ రథ పైప్ లైన్ లీకేజీలను వెను వెంటనే అరి కట్టడానికి అధికారులు కృషి చేయాలని మం చినీటి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే మంచినీటి వృధా రేపటి సమాజానికి తీరని లోటని రహదారి,వాహన చోదకులు అంటున్నారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను స్థానిక ప్రజలు,రహదారి చోదకులు కోరుతున్నారు..

# విద్యార్థులు మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

**-మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి**

**- బాలానగర్ సీఐ నర్సింహా రాజు**



**బాలానగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి) :** సైబర్ నేరాలపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థులకు గురువారం పలు కీలక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సరితా రెడ్డి, స్కూల్ కరెస్పాండంట్ డా. వినోద్ జాదవ్, ఆఫీస్ ఇంచార్జ్ అయేషా బేగం, టీచర్స్ వికాస్, అంబికా, నాగార్జున, 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**సైబర్ మోసాల పట్ల జాగ్రత్త:**

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ దాదాపు 80% సైబర్ నేరాలు మొబైల్ ద్వారానే జరుగుతున్నాయని తెలిపారు. 'ఈజీ మనీ' అనేది మోసంగా గుర్తించాలని, అలాగే 'డిజిటల్ అరెస్టు' అనేది ఉండదని స్పష్టం చేశారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థులకు పలు ముఖ్య సూచనలు చేశారు. ఆన్‌లైన్‌లో అపరిచితులకు దూరంగా ఉండాలి, ఎవరైనా అపరిచితులు ఫోన్ చేసి బ్యాంకు లావాదేవీలు లేదా ఇతర వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పకూడదు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దు. బ్యాంకుకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి సరిచూసుకోవాలి. బ్యాంకు అధికారులు ఎవరూ ఫోన్‌లో ఖాతా వివరాలు అడగరని ఆయన తెలియజేశారు.

**మాదకద్రవ్యాలు భవిష్యత్తును నాశనం చేస్తాయి:**

మాదకద్రవ్యాల (డ్రగ్స్) అలవాటుతో భవిష్యత్తు నాశనమవుతుందని సీఐ నర్సింహా రాజు హెచ్చరించారు. మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్పవాళ్లను చేయాలని ఆశిస్తే, కొంతమంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాటం చేయాలని కోరారు. డ్రగ్స్ సరఫరా చేసేవారిని అరికట్టడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, అటువంటి సమాచారం తెలిస్తే డయల్ 100 లేదా సమీపంలోని పోలీసులకు తెలియజేయాలని సీఐ సూచించారు.

# తరలి రండి ఈనెల 15న చలో కామారెడ్డి బిసి ఆక్రోశ మహాసభ

**– బిసి కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం**



42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వైఖరికి తెలియజేయాలని నిరసనగా ఈనెల 15న కామారెడ్డి లో జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని బొమ్మ రఘురాం అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు రాజకీయపరంగా ఉద్యోగ పరంగా దక్కవలసినటువంటి అన్ని రిజర్వేషన్లు కల్పించాలని మేం ఎంతో మాకు అంతే వాటా దక్కాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు బూటకు హామీలని అన్నారు రానున్న రోజులలో బీసీలదే రాజ్యాధికారం అని అన్నారు గత 40 సంవత్సరాల నుండి బీసీ ఉద్యమం చేస్తున్న అగ్రవర్ణాల చేతిలో నలిగిపోతున్నామని అన్నారు బీసీ డిక్లరేషన్ లో చేర్చి ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను రాజకీయ పార్టీలు ఏ విధంగా మోసం చేస్తున్నాయో చూస్తున్నామని అన్నారు మా డిమాండ్ ఒక్కటే 42 శాతం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని మా డిమాండ్ అని ఈ సందర్భంగా అన్నారు

# హైమాస్ లైట్స్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో ఏర్పాటుచేస్తున్న హైమాస్ లైట్స్ తో డివిజన్ మరింత సుందరంగా మారుతోందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఇందులో భాగంగానే శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్స్ ను కాలనీ సీనియర్ సిటిజన్స్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కార్పొరేటర్ మాట్లాడుతూ... ముఖ్యంగా ఉదయం,సాయంకాలంలో సీనియర్ సిటిజన్స్ మరియు స్థానికవాసులు వాకింగ్,వ్యాయామం ద్వారా దేహదారుఢ్యాన్ని పెంపొందించుకుంటారు వారిని దృష్టిలో పెట్టుకుని హుడా ట్రేడ్ సెంటర్ పార్క్ లో సెంట్రల్ లైటంగ్ సిస్టమ్ ను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. మౌలిక సదుపాయాలలో భాగంగా హైమాస్ లైట్స్??ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నూతన హైమాస్ లైట్స్?? ఏర్పాటుతో హెచ్.టీ.సీ పార్క్ విద్యుత్ కాంతులతో సరికొత్త శోభను సంతరించుకుందన్నారు. కాలనీ సమస్యలపై స్థానికవాసులను అడిగి తెలుసుకున్నారు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్ సార్, వైస్ ప్రెసిడెంట్ కాశీ విశ్వనాధం,జనరల్ సెక్రటరీ నర్సింహా రావు,ట్రెజరర్ వేణు మోహన్ రావు, జాయింట్ సెక్రటరీ పాండు రంగయ్య,బుచ్చి రెడ్డి, నరసింహ రెడ్డి, లక్ష్మణ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, వేణు మోహన్ రావు,గోపి యాదవ్,సుబ్బారావు, సుధాకర్, కవి,భాస్కర్,మనోహర్ రావు, జివి రావు, సత్యనారాయణ మూర్తి,శర్మ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# మధుమేహంతో జాగ్రత్తగా ఉండాలి

**- మధుమేహంలో తెలంగాణ నాలుగో స్థానం**

**- ఈ రోగుల్లో 80 శాతం మందికి రక్తపోటు కూడా**

**- జయంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శరత్ చంద్ర**





**శేరిలింగంపల్లి,నవంబర్ (ప్రజాజ్యోతి):** మధుమేహంతో జాగ్రత్తగా ఉండాలని జయంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ కే శరత్ చంద్ర తెలిపారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ నగర్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం (డయాబెటీస్) కేసులు వేగంగా పెరుగుతున్నాయన్నారు. దీని వల్ల గుండె, మెదడు, మూత్రపిండాలు వంటి అవయవాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ రోజు ఇన్సులిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ చార్లెస్ బాంటింగ్ జన్మదినం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా పాటించబడుతుందన్నారు. మధుమేహం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద ప్రజారోగ్య సమస్యగా మారిందన్నారు. ఒకప్పుడు 'డయాబెటీస్ రాజధాని'గా పిలువబడిన భారతదేశంలో ప్రస్తుతం సుమారు 10 కోట్ల మంది పెద్ద వారిలో ఈ వ్యాధి ఉన్నట్లు అంచనా అన్నారు. ఇది గుండె, మెదడు, మూత్రపిండాలు, రక్తనాళాలు వంటి ప్రాధాన్యమైన అవయవాలను దెబ్బ తీసే ప్రమాదం ఉందన్నారు. మధుమేహ రోగుల్లో 80 శాతం మందికి రక్తపోటు కూడా ఉంటుందన్నారు. ఇది సమస్య తీవ్రతను సూచిస్తుందన్నారు. ఈ రెండూ మెటబాలిక్ వ్యాధులని, వీటి వల్ల జీవన నాణ్యత తగ్గి, ఆయుష్షు కూడా తగ్గుతుందన్నారు. పిల్లల్లో కనిపించే మధుమేహం పెద్దల్లో కనిపించే దాని కంటే భిన్నమన్నారు. అది సాధారణంగా జన్యు కారణాల వల్ల, పాంక్రియాస్ దెబ్బతినడం వల్ల వస్తుందని వివరించారు. ఇక డెస్క్ సైడ్ ఉద్యోగులు (కూర్చొని చేసే పనులు) మధుమేహం పెరుగుదలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. తెలంగాణ, హైదరాబాద్‌లలో ఇలాంటి ఉద్యోగులు అధికంగా ఉన్నందున, మధుమేహం వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉందన్నారు. ఈ సంవత్సరానికి ప్రపంచ మధుమేహ దినోత్సవం థీమ్‌గా ఉన్న 'డయాబెటీస్ అండ్ వెల్‌బీయింగ్' (మధుమేహం, ఆరోగ్యం) నినాదం కేవలం మధుమేహం వైద్య నిర్వహణపై కాకుండా, దానితో జీవిస్తున్న వారి మానసిక, భావోద్వేగ, సమగ్ర ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. మధుమేహం ప్రబలంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగో స్థానంలో ఉందని తెలిపారు. ముఖ్యంగా ఇరవై ఏళ్ల వయస్సులో మధుమేహం కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. రాష్ట్రంలో మధుమేహం వ్యాప్తి శాతం 14 నుంచి 18.1 శాతం వరకు ఉందన్నారు. దేశంలో 20 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల పెద్దలలో జాతీయ సగటు కేవలం 8.7 శాతం మాత్రమేనన్నారు. ఈ పెరుగుదలకు పట్టణ జీవన శైలి, ఆహారపు అలవాట్ల లోపం, శారీరక శ్రమలేని జీవన విధానమని తెలిపారు. మధుమేహం కారణంగా హార్ట్‌అటాక్స్, హార్ట్‌ఫెయిల్యూర్, స్ట్రోక్స్, కిడ్నీ ఫెయిల్యూర్ కేసులు పెరుగుతున్నాయన్నారు. దీర్ఘకాలంగా ఉన్న మధుమేహం రక్తనాళాలను దెబ్బ తీస్తుందన్నారు. మధుమేహం వల్ల డయాబెటిక్ పెరిఫెరల్ న్యూరోపతి అనే పరిస్థితి వస్తుందన్నారు. దీని కారణంగా రోగుల జీవన నాణ్యత తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. కాళ్లలో మంట, నొప్పిలేని గాయాలు వంటి సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. మధుమేహాన్ని సమర్థంగా నియంత్రించడం, ఆరోగ్యకర జీవనశైలి పాటించడం, ఆహారపు అలవాట్లలో మార్పులు చేయడం వంటి చర్యలతో తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు.

# ఓల్డ్ బోయినపల్లి కోయ బస్తీలో తాగు నీరు వృధా.

**- రోడ్ పైన పారుతున్న మంచినీరు**

**- పట్టించుకోని అధికారులు**





**బోయినపల్లి,నవంబర్ 13. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయినపల్లి లోని కోయబస్తి లో మంచినీటి పైప్లైన్. మ్యాన్ హోల్ నుండి గత కొన్ని రోజులుగా మంచినీరు లీకేజీ అవుతుంది. దీంతో నీరంతా రహదారిపై పారుతున్నా సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు వాటర్ బోర్డ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు ఇలా వృథా కావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నీరు పారుతుండటంతో వాహనదారులు. రాకపోకలు సాగించడానికి సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఓల్డ్ బోయినపల్లి ప్రాంతానికి చెందిన ప్రధాన మంచినీటి పైప్ లీకేజీ కావడంతో రోడ్డుపై నీరు పారడంతోపాటు గుంతల్లో నిలిచిఉంటుంది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోడ్డుపై నీరు. ఉండటంతో వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో నీరు పక్కనున్న వాహనాలపై, పాదాచారులపై పడుతున్నాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులు స్పందించి తాగునీటి లీకేజికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే తాగునీటి వృథాను అరికట్టాలన్నారు.

# నేషనల్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి.

**-లైఫ్ సర్టిఫికెట్ క్యాంపు జరుగుతున్న డైమండ్ పాయింట్ లోని పి అండ్ టి కాలనీ కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్ కార్యాలయం.**

**- పి అండ్ టి కాలనీ కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్ కార్యాలయం లో జరుగుతున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపు.**



**బోయినపల్లి,నవంబర్13. (ప్రజాజ్యోతి):** పెన్షనర్ల కోసం కేంద్ర ప్రభుత్వం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్‌సీ) క్యాంపైన్ ప్రారంభించింది. నవంబర్ 1 నుంచి 30 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ సేవలను అరుహులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్ కార్యాలయం సీనియర్ ఆడిటర్ శ్రీనివాస్ పేర్కొన్నారు . డిఫెన్స్ పెన్షనర్ల కోసం కేంద్ర ప్రభుత్వం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపును సికింద్రాబాద్ లోని పి అండ్ టి కాలనీ కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్ కార్యాలయం లో నిరవహిస్తున్నది. ఇందులో పెన్షనర్ల డేటా వెరిఫికేషన్ , ఫామిలీ పెన్షన్ , డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సేవలు అందుబాటులో వున్నాయి . ఈ సౌకర్యాలు పొందాలి అనుకునే అర్హులు తమ ఆధార కార్డు,బ్యాంక్ పాస్ బుక్ ,సర్వీస్ బుక్, పాన్ కార్డు , లను తీసుకుని పి అండ్ టి కాలనీ కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్ కార్యాలయం రిజిస్ట్రేషన్ చేసుకుని కార్టిఫికెట్ పొందాలి ఈ కేంద్రం లో కేవలము డిఫెన్స్ డిఫెన్స్ పెన్షనర్ల కోసం మాత్రమే స్పర్శా సర్వీస్ సెంటర్ సి డి ఎ సికింద్రాబాద్ అద్వర్యం లో నిరవహిస్తునట్లు అని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి పెన్షనర్ ఇంటికి వెళ్లి డీఎల్‌సీ జెనరేట్ చేస్తారు. సాధారణంగా పెన్షన్ కోసం ఏటా పెన్షనర్లే వెళ్లి లైఫ్ సర్టిఫికేట్ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ నవంబర్ 1 నుండి 30 వరకు పెన్షనర్ల కోసం దేశవ్యాప్తంగా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమాన్ని కేంద్రం నిర్వహిస్తున్నది . దేశంలోని మారుమూల ప్రాంతాలలోని ప్రతి పెన్షనర్‌కు చేరువయ్యే లక్ష్యంతో పెన్షన్ పంపిణీ బ్యాంకులు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, పెన్షనర్ల సంక్షేమ సంఘాలు, కంట్రోలర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్, టెలికమ్యూనికేషన్స్ విభాగం, రైల్వేలు, భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ, ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖల సహకారంతో దీనిని నిరవహిస్తునట్లు అయన తెలిపారు.

# నేటి సామాజిక చెడు అంశాలపై అవగాహనా కల్పించటం అత్యవసరం

**- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ బి శ్రీనివాస్**




**శేరిలింగంపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** చదువుతో బాటుగా మన సంస్కృతి, సంప్రదాయాలను మిళితం చేసి విద్యార్థులకు అందిచటం అందరి భాద్యత సంస్కృతి గ్రూప్ ఆఫ్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ నేటి రోజుల్లో విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం చాలా అవసరమని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ బి శ్రీనివాస్ అన్నారు,గురువారం సాయంత్రం రాఘవేంద్ర కాలనీలోని సంస్కృతి హైస్కూల్లో జరిగిన చిల్డ్రన్స్ డే ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు, పెరుగుతున్న టెక్నాలజీ తో పాటు సమాజాన్ని అస్థిరపరిచే అలవాట్లు విద్యార్థుల్లో పెరుగుతున్నాయని, తల్లిదండ్రులు గురువులు పిల్లలను చాలా జాగ్రత్తగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు, మన పిల్లలు మంచివారైనా కొన్ని సందర్భాలు వాళ్లను దారి తప్పేలా చేస్తున్నాయని పేర్కొన్నారు. చిల్డ్రన్స్ డే ఉత్సవాల్లో భాగంగా, సంస్కృతి స్కూల్ మేనేజ్మెంట్ వారు వారం రోజులపాటు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు, కొండాపూర్ లోని నకోడ గోల్డ్ షాప్ వారు వెండి రేకులపై ముద్రించిన హనుమాన్ చాలీసా పుస్తకాలను బహుమతులుగా విద్యార్థులకు అందజేశారు, విద్యార్థులు వివిధ నృత్యాలతో చూపరులను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ బాలరాజ్ విద్యార్థుల తల్లిదండ్రులు కాలనీ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు సేవ చేయడం మా అదృష్టం- కెవిఎం బ్రదర్స్

**-నర్కుడలో అయ్యప్ప స్వాముల కొరకు బోర్ మోటర్ వేయించిన కేవీఎం బ్రదర్స్**

**- కేవీఎం బ్రదర్స్ కు ధన్యవాదాలు తెలిపిన అయ్యప్ప స్వాములు**



**రాజేంద్రనగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** అయ్యప్ప స్వాములకు సేవ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని కెవిఎం బ్రదర్స్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ అమ్మపల్లి దేవాలయం లో అయ్యప్ప స్వాములు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని చూసి వారికి నీటి సమస్య తీర్చాలని ఉద్దేశ్యంతో నర్కుడ గ్రామానికి చెందిన కేవీఎం బ్రదర్స్ కనకమామిడి విష్ణు, కనకమామిడి కిట్టు, కనకమామిడి శ్రీశైలం, ప్రశాంత్, తమ సొంత నిధులతో నూతన బోరు మోటర్ వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి సమస్యను తీర్చిన కేవీఎం బ్రదర్స్ కు అయ్యప్ప స్వాములు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎప్పటికీ కె.వి.యం బ్రదర్స్ పై ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గురు స్వాములు శేఖర్ చారి, నవీన్, రాజు, ప్రభాకర్, బాబు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి స్కూల్‌లో బాలల దినోత్సవం వేడుకలు



**చేవెళ్ల నవంబర్ 13(ప్రజా జ్యోతి):** బాలల దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల పరిధి పామెన గ్రామ శివారులోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో కమ్యూనిటీ హెల్పర్స్ ఫ్యాన్సీ డ్రెస్ పోటీ నిర్వహించారు. వైద్యులు, ఉపాధ్యాయులు, నర్సులు, రైతులు, సైనికులు వంటి వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల డైరెక్టర్ శశిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సేవా వృత్తుల విలువను అర్థం చేసుకునే అవకాశం లభించిందన్నారు. శుక్రవారం కూడా బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ రెహీన తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో అగ్నిప్రమాదం

### దగ్ధమవుతున్న ఫైళ్లు

### అగ్నిప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది




**కుత్బుల్లాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడ ఉన్న ఫైళ్లన్నీ తగలబడుతుండడంతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో కార్యాలయంలోని సిబ్బంది హుటా హుటిన బయటికి పరుగులు తీశారు. ప్రవ వాదం సంభవించడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## క్రాంతి నగర్‌లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పంచమ బ్రహ్మోత్సవంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని క్రాంతి నగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పంచమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ కార్యక్రమానికి కాలనీవాసుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ: సంతోషాలతో, ఉండాలని కొనియాడిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, క్రాంతి నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, అధ్యక్షులు బుగ్గా రెడ్డి, ఉపాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రాజాసురా మరియు అసోసియేషన్ సభ్యులు గంజి ప్రభాకర్, శ్రీధర్, వంశీ, రఘు, హరిబాబు, కృష్ణ చైతన్య, ప్రకాష్, ఎం నవీన్,ఎస్ ఎల్ వి నరేష్ మరియు తదితరులు మరియు తదితరులు పాల్గొన్నారు

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

# పేదింటి ఆడబిడ్డలకు వరం

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**-రాజేంద్రనగర్‌లో 111 కళ్యాణ లక్ష్మి, 520 షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటివని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 111 కళ్యాణ లక్ష్మి, 520 షాదీ ముబారక్,మొత్తం 631 చెక్కులను గురువారం రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద ప్రజల ఆడబిడ్డలకు వరం లాంటివి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. ప్రతి పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ?500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి నేరుగా పేదలకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలు తీసుకొచ్చి పేదవారికి అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రాయిషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం పథకాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి ఇవ్వడం జరిగింది అన్నారు. పేదవారు తమ కూతురు పెళ్లిలు చేయాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గమనించి వారి పెళ్లిలకు ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ఉద్దేశంతోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకువచ్చి వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతో తోడ్పాటు కల్పించిందన్నారు. ఇంకా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు రానివారు నిరాశపడుద్దని విడతలవారీగా వాటిని అధికారులు పరిశీలించి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, జిహెచ్ఎంసి సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో మౌలిక వసతులు కల్పనకు కృషి

**మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలార్దేవుపల్లి డివిజన్‌లో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** డివిజన్‌లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజక వర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ లో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా ప్రారంభిస్తున్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి, అధికారులు,స్థానిక నాయకులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించి ప్రజల సమస్యలు నీరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ లో పరిసర ప్రాంతాల్లో సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో కొత్త సిసి రోడ్డు పనులను ప్రారంభం అవుతున్నాయి అని కాలనీ వాసులకు తెలియజేశారు. అదే విధంగా ప్రజలకు అను నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పించడమే ద్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటు లోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికీ తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లపుడు సిద్ధంగా ఉంటానన్ని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్,నాయకులు శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న, బబ్లూ, ప్రభుదాస్, రామ రావు, ఆదిముల శేఖర్, మధుసూదన్ రెడ్డి, మధుసూదన్, శేఖర్ బాబు రావు, శ్రీనివాస్, భాను రెడ్డి దినకర్, పాండు రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలను చదివిద్దాం,స్త్రీ జాతినికాపాడుకుందాం

**నేటి విద్యార్థులే భవిష్యత్తు తరాల వెలుగులు ....సీడీపీఓ కవిత**

**మైలార్దేవుపల్లి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం**



**రాజేంద్రనగర్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** అమ్మాయిలను చదివిద్దాం,స్త్రీ జాతినికాపాడుకుందాం అని సిడిపిఓ కవిత పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళా పల్లి డివిజన్లో ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ఆవరణలో ఈ చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా నవంబర్ 1 నుండి 30 వరకు బాల్యవివాహం చేసుకోవడం వలన జరిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలు, మరియు బాలికల విద్య యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యుక్త వయసురాక ముందే బాల్యవివాహాలు జరిపిస్తే స్త్రీలో జరిగే మార్పుల వల్ల ఆమెకు అనారోగ్య సమస్యలతో పాటు పిల్లల ఎదుగుదలతో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, అలా చేయడం నేరమని సిడిపిఓ కవిత అన్నారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరం అని, ఇటువంటి సంఘటనలు జరిగితే షీ టీమ్, పోలీస్ లేదా 1098 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం విద్యను ప్రాధాన్యతగా –తీసుకోవాలని, చెడు అలవాట్లను దూరంగా పెట్టాలని సూచించారు. కార్యక్రమం చివర్లో, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటామని, బాలికల విద్య, భద్రత, భవిష్యత్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ,కవిత. స్కూల్ ప్రధాన ప్రధానోపాధ్యాయుడు, జవహర్ లాల్, స్థానిక పోలీస్ అధికారులుసూపర్వైజర్ పద్మజ అంగన్వాడి టీచర్లు సుమిత్ర, అనిత, వకుల, సిత, సుజాత, సబిత, లక్ష్మి, సాయి ప్రసన్న, స్వప్న, అంగన్వాడి ఆయాలు వందన సునీత రషీద,హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎంలు శారద గ్లోరీ, ఆశ వర్కర్లు స్వాతి, సరస్వతి,వార్డు ఆఫీసర్, జిహెచ్ఎంసీ కమ్యూనిటీ ఆఫీసర్, కాలేజ్ ప్రిన్సిపాల్ సుధారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రచార జాత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభులింగం



**చేవెళ్ల నవంబర్ 13(ప్రజా జ్యోతి):** సిపిఐ ప్రచార జాత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభులింగం పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని సిపిఐ మండల కార్యదర్శి పి సుధీర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభులింగం పాల్గొని మాట్లాడుతూ...డిసెంబర్ 26 శత వార్షికోత్సవాలు చలో ఖమ్మం భాగంగా రాష్ట్ర నలుమూలల నుంచి వస్తున్న జాత నవంబర్ 17 న శంకర్ పల్లి లో ప్రవేశిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలు పై ఆయన మండి పడ్డారు.దేశంలో శాంతి భద్రతలు వైఫల్యం చెందిందని మొన్న ఢిల్లీలో జరిగిన బాంబు పేలుడు సంఘటనను వారు తీవ్రంగా ఖండించారు. ఏది ఏమైనా ఈ దేశంలో 100 సంవత్సరాల సుదీర్ఘమైన చరిత్ర కలిగిన సిపిఐ వార్షికోత్సవాలు గ్రామ గ్రామాలలో విజయవంతం చేయాలని గ్రామాలలో పార్టీని పటిష్టంగా ఏర్పాటు చేయాలని శంకర్పల్లిలో 17 న జరిగే ప్రచార జాత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జాత కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్రరైతు సంఘం ప్రధాన కార్యదర్శి పక్షపద్మ వారితో పాటు సిపిఐ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొంటారని తెలిపారు. శంకరపల్లి చౌరస్తాలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కౌన్సిల్లో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, ఎస్ మానయ్య, అంతయ్య, రవి, ప్రభాకర్ మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రాములమ్మ, మహిళా సంఘం నాయకులు రాణి, యాదమ్మ, నరసమ్మ మల్లమ్మ, లక్ష్మి, సత్యమ్మ మహిళా సంఘం రైతు నాయకురాలు యాదమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన

## - మీర్ పేట దాసరి బాబన్న

## - కార్మికుల హక్కులకై నిరంతరం పోరాడుతాం

## దాసరి బాబన్న వ్యాఖ్య



**మహేశ్వరం, నవంబర్ 13,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సిఐటియు కమిటీ సమావేశం మీర్ పేట సిఐటియు కార్యాలయంలో సిఐటియు నాయకులు శివ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు సీనియర్ నాయకులు యాదగిరి చారి మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా సిఐటియు నాయకత్వంలో బాలాపూర్ మండలంలో అనేక పోరాటాలు కార్మికుల పక్షాన నిర్వహించడం జరిగిందని ఈ క్రమంలో కామ్రేడ్ బాబన్నను ఈనెల 10 ,11న జరిగిన జిల్లా సిఐటియు మహాసభలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా దాసరి బాబన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీకి మరియు రాష్ట్ర కమిటీకి విప్లవ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దాసరి బాబన్న మాట్లాడుతూ కార్మికుల హక్కులకై నిరంతరం పోరాడుతామని కార్మిక సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టి కార్మికుల హక్కుల కోసం నిరంతరం రాజులేని పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. బాలాపూర్ మండలంలోని జలపల్లి మునిసిపాలిటీ,మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్మికుల సమస్యల పరిష్కారంలోను ముందుండి పనిచేస్తూ కార్మిక సంఘాల నిర్మిస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన సిఐటియు జిల్లా నాయకత్వానికి రాష్ట్ర నాయకత్వానికి ఈ సందర్భంగా విప్లవ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అధ్యక్షులు నీలం వెంకయ్య, మల్లికార్జున్,నరసింహ, బురాన్, ఏడుకొండలు, జగదీష్, ఆదాము, చంద్రశేఖర్, ట్రాన్స్ పోర్టు నాయకులు లక్ష్మారెడ్డి , కిషన్ మున్సిపల్ కార్మికులు మంగమ్మ, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో దిగుబడులు పెంపు




## వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వాణిశ్రీ

## వరి కేఎన్ఎం 1638 విత్తన పంటల పరిశీలన

## విత్తన సమృద్ధికై "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం"

**యాచారం, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** ప్రతి గ్రామం విత్తన సమృద్ధిని సాధించేలా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఈ ఏడాది "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" వినూత్న కార్యక్రమంలో భాగంగా మొండిగౌరెల్లిలో వరి పొలంలో కెఎన్ఎమ్ 1638 ఫౌండేషన్ విత్తన పంట పొలాలను శాస్త్రవేత్త డా. వాణిశ్రీ.. మండల వ్యవసాయ అధికారి రవినాద్ తో కలసి పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పొట్ట దశలో ఉన్న వరి పొలంలో యూరియా అసలు వాడకూడదని యూరియా వాడకంతో తాలు గింజలు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. యూరియా కూడా అధిక మోతాదులో వాడకూడదని చెప్పారు. ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని సూచించారు. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాల ద్వారా సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాలను 2-3 ఏళ్ల వరకు వాడుకోవచ్చని చెప్పారు. విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 ఏళ్లలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, రాష్ట్రాన్ని విత్తన భద్రతలో రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. క్షేత్ర సందర్శనలో ఎంఏఓ రవినాథ్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# స్వాములకు అన్నదానం చేసిన దర్శన్ గురుస్వామి

## - స్వాములకు అన్నదానం మహాభాగ్యం

## - శ్రీనివాసులు గురుస్వామి

## - విజయవంతంగా కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర



**చేవెళ్ల నవంబర్ 13(ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వాములకు అన్నదానం మహాభాగ్యమని అన్నదాన ప్రభువు దర్శన్ గురుస్వామి అన్నారు. శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధి వంకు బయల్దేరిన అయ్యప్ప స్వాముల పాదయాత్ర గురువారం తమిళనాడు రాష్ట్రంలో తేనె జిల్లా వీరపాండెంట్ దేవాలయాలకు చేరుకున్నారు. స్వాములకు అయ్యప్ప స్వామి భక్తుడు అయినటువంటి దర్శన్ గురుస్వామి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. పవిత్రమైన కార్తీక మాసంలో అన్నదానం చేయడం చాలా పుణ్యం అని దానాల కన్నా అన్నదానం గొప్పదని దర్శన్ గురుస్వామి స్వాముల సేవలో పాల్గొనడం శుభ పరిణామం అని వారు ముందు ముందు అయ్యప్ప స్వామి సేవలో మరిన్ని కార్యక్రమాలు చేయాలని వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మహా పాదయాత్ర స్వాములు దీవించారు. ఈ కార్యక్రమంలో ఊరెళ్ళా రాంప్రసాద్ స్వామి నస్కల్ వెంకటేష్ గురుస్వామి శివ స్వామి శ్రీశైలం పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కందుకూరి చంద్రారెడ్డి





**మహేశ్వరం, నవంబర్ 13,(ప్రజా జ్యోతి)** గ్రామ పరిపాలన అధికారులు ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కందుకూరి చంద్రారెడ్డి సూచించారు. ఆయన గురు వారం నాడు కందుకూరు డివిజన్ జిపిఓలకు రెవిన్యూ చట్టాలపై అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఏవరైనా ఆక్రమిస్తే వెంటనే పై అదికారులకు తెల్పి వాటిని స్వాదినం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టడానికి గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి గ్రామ పాలన అధికారులను నియమించారని దీనికి తగ్గట్లుగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న గ్రామ పాలన అధికారులకు, కందుకూర్ రెవెన్యూ డివిజినల్ అధికారి, ఎన్.జగదీశ్వర్ రెడ్డి రెవెన్యూ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమమునకు తహశీల్దార్ కే.గోపాల్ , నాయిబ్ తహశీల్దార్, బి.రాజు ,నాయిబ్ తహశీల్దార్, కే. శేకర్ పాల్గొన్నారు.

# చెరువు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి



**మహేశ్వరం, నవంబర్ 13, (ప్రజా జ్యోతి)** డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అల్మాస్గూడ కోమటికుంట చెరువు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది ఈరోజు మార్నింగ్ వాకర్స్, స్థానికులను అడిగి అక్కడి సమస్యలను పరిశీలించి జెసిబి సాయంతో పిచ్చి మొక్కలను తొలగించి , నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ ఆయిల్ బాల్స్ స్ప్రే చేయించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గారు చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ సిబ్బంది సహాయ సహకారాలతో తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా సమస్య చెప్పిన వెంటనే స్పందించిన కమిషనర్ సరస్వతి మున్సిపల్ సిబ్బందికి అల్మాస్ గూడా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

## టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ సహకారంతో మంజూరు



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 13 (ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మైనారిటీ మహిళలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ సహకారంతో కుట్టుమిషన్లు మంజూరు చేయించారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పన లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం, మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 175 కుట్టుమిషన్లు మంజూరు కాగా వాటిని గురువారం హయత్ నగర్ లోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో హయత్ నగర్, గడ్డి అన్నారం డివిజన్ల అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్,వేణుగోపాల్ యాదవ్ నాయకులు ఖదీర్, మహిళా కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షులు స్వర్ణ మాధవి, తిరుమల శ్రీనివాస్,కందికంటి శ్రీధర్ గౌడ్, నిరంజన్, జాఫర్,రషీద్,యూసుఫ్, ప్రకాష్, జియా,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నకూట మహోత్సవ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి ప్రత్యేక ఆహ్వానం.



**సికింద్రాబాద్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి ) :** సికింద్రాబాద్ తాడుబందు వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న శ్రీ అన్నకూట మహోత్సవంకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని ఆహ్వానించడం కోసం ఆలయ అధికారులు తుకారాం గేట్లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఆహ్వానం అందజేశారు. అనంతరం వేదపండితులచే ఎమ్మెల్యే ని ఆశీర్వచనం చేశారు. తరువాత నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కి వివరించగా, ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రసూల్పూర్లో కాంగ్రెస్ నాయకుడు నయీమ్ ఆధ్వర్యంలో నడుస్తున్న క్రియ సంఘ్ సొసైటీ హెల్త్ చారిటబుల్ ట్రస్ట్ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో, కేవలం ?500కే స్కానింగ్ పరీక్షలు అందిస్తున్న ఈ సేవా కార్యక్రమానికి గుర్తుగా ఏర్పాటు చేసిన పోస్టర్ను ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆవిష్కరించారు.

# విద్యాప్రమాణాల మెరుగుదలే లక్ష్యం : దూలపల్లి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన కందాడి జ్యోత్స్న శివారెడ్డి

- విద్యాప్రమాణాలు, పారిశుధ్యం, మౌలిక వసతులపై సమీక్ష
- విద్యార్థులు, సిబ్బందితో నేరుగా సంభాషణ



**కుత్బుల్లాపూర్ నవంబర్ 13(ప్రజా జ్యోతి)** దూలపల్లిజితెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి గురువారం దూలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభివృద్ధి, పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను సమీక్షించారు. ఈ సందర్భంగా జ్యోత్స్న శివారెడ్డి పాఠశాలల్లోని తరగతి గదులు, వంటగది సౌకర్యాలు, పారిశుధ్య వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, మధ్యాహ్న భోజన పౌష్టిక ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేసి, సిబ్బందితో భోజన వంట విధానాలపై చర్చించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యాస స్థాయి, బోధన పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలు విని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తగిన సూచనలు ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులతో సమావేశమై, విద్యార్థుల హాజరు, పాఠ్యపుస్తకాల వినియోగం, పాఠశాల నిర్వహణపై సమీక్ష జరిపారు. పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, డిజిటల్ విద్యా వసతులపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ పర్యటనలో విద్యా శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# స్వయం సంస్కరణే శక్తి ఉన్నత విద్య

- అడుగుపెడుతున్న యువతులకి ప్రొఫెషనల్ గ్రూమింగ్ మార్గదర్శకం
- న్యాయవాది కాస్మోటాలజిస్ట్ కుమారి ప్రశాంతి తంబాల్ల
- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్



**మహేశ్వరం, నవంబర్ 13, (ప్రజా జ్యోతి)** కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో మహిళా సాధికారత విభాగం, అంతర్గత కంప్లైంట్ కమిటీ(ఐసిసి) మహిళా భద్రత విభాగం, మరియు జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) సమన్వయంతో ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్,కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుదీన్ ఫారుకి అధ్యక్షతన స్వయం సంస్కరణే శక్తి– ఉన్నత విద్యలో అడుగుపెడుతున్న యువతులకి ప్రొఫెషనల్ గ్రూమింగ్ మార్గదర్శకం అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా కుమారి ప్రశాంతి (న్యాయవాది కాస్మోటాలజిస్ట్ ) పాల్గొన్నారు. తన ప్రసంగంలో కుమారి ప్రశాంతి మాట్లాడుతూ, “ఈ రోజులలో ప్రపంచంలో ప్రొఫెషనలిజం అనేది కేవలం జ్ఞానం లేదా అకడమిక్ ప్రావిణ్యమే కాదు వ్యక్తిగత పరిశుభ్రత అంటే మీపై గల గౌరవమనీ, మీ దుస్తులు మీ వ్యక్తిత్వాన్ని నిశ్శబ్దంగా తెలియజేస్తాయని, మంచి నడవడి, సానుకూల భావన గౌరవపూర్వక కమ్యూనికేషన్ ప్రతి యువ ప్రొఫెషనల్ అమ్మాయికి అవసరమని, ఒక నిజమైన ప్రొఫెషనల్ మహిళ అనేది శాంతి, క్రమం, మరియు దయ కలయిక అని పర్సనల్ గ్రూమింగ్ అనేది అహంకారం కాదు అది స్వీయ గౌరవం అని పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటర్వ్యూ స్కిల్స్, ప్రెజెంటేషన్ టెక్నిక్స్, మరియు కోరియోగ్రఫీ పై విద్యార్థులకు ప్రేరణాత్మక మార్గదర్శనం చేశారు. ఈ సెషన్ను విజయవంతంగా నిర్వహించిన కుమారి ప్రశాంతిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం మహిళా సాధికారత విభాగం అధికారిణి డాక్టర్ ఫర్హత్ నాజ్నీన్ అంతర్గత కంప్లైంట్ కమిటీ(ఐసిసి) మహిళా భద్రత విభాగం, మరియు జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఎన్.ఎస్.ఎస్. అధికారిణి డాక్టర్ జహీదా బేగం, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ గోపాల్ డాక్టర్ శ్రీహరి రెడ్డి, చిన్నోజి ముఖ్య వక్తగా కుమారి ప్రశాంతిని సత్కరించి అభినందించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఈ కార్యక్రమం ద్వారా తాము కొత్తగా చాలా విషయాలు నేర్చుకున్నామని తెలిపారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో భద్రతా తనిఖీలు

- రెడ్ ఫోర్ట్ పేలుడు ఘటన నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు
- ఆర్పీఎఫ్, జిఆర్పి, బీడీడీఎస్ సంయుక్తంగా తనిఖీలు



**సికింద్రాబాద్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి ) :** ఢిల్లీ రెడ్ఫోర్ట్లో జరిగిన పేలుడు ఘటన దృష్ట్యా, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ప్రయాణికుల భద్రత కోసం రైల్వే రక్షణ దళం , రైల్వే పోలీస్ , బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ సంయుక్తంగా విస్తృత భద్రతా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు నవంబర్ 13న నిర్వహించగా, “బ్లేజ్” అనే స్నిఫర్ డాగ్ సాయంతో రైల్వే స్టేషన్ పరిసరాల్లో, వేటింగ్ హాల్స్, సర్క్యులేటింగ్ ఏరియా, పార్కింగ్ ప్లేస్, ట్రైన్లు, ప్యాసింజర్ లగేజ్, పార్సెల్ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో ఫ్రిస్కింగ్ యాంటీ–సాబోటేజ్ డ్రిల్స్ చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా వస్తువులు కనుగొనబడలేదని అధికారులు తెలిపారు. ఈ భద్రతా చర్యలకు రైల్వే పోలీసులు బి.ఎస్. రస్వత్ , సాయి ఈశ్వర్ గౌడ్ , ఎం. వెంకటరెడ్డి , శ్రీ రమేష్ నేతృత్వం నిర్వహించారు . రైల్వే స్టేషన్లో భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయడంలో ఆర్పిఎఫ్ / ఎస్సీ జి ఆర్ పి బృందాల సమన్వయ కృషి కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు.



# రేపు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**-అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజు పడవచ్చు**

**జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 13(ప్రజా జ్యోతి):** ఈ నెల 15 వరకు జరుగనున్న జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం కోవాలని రాజీ మార్గమే.. రాజ మార్గం! రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడవచ్చని వికారాబాద్ -జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడేలా లోక్ అదాలత్ దోహదపడుతుందని, ఈ నెల 15 వ తేది వరకు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించారు. రాజీ పడదగిన కేసులు, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీకి కుదుర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా భాదితులకు అందే విధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకోవచ్చని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారుల నుండి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు భాద్యత యుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని సూచించారు.

# అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలి

**-గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్**





**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 13(ప్రజా జ్యోతి):** స్వంత స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు తదితర అంశాలపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఇంజనీయర్లు, విద్యుత్తు శాఖ అధికారులతో గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఇళ్లు కలిగి ఉండడం ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినప్పటికీ, లబ్ధిదారుల్లో గృహ నిర్మాణానికి ఖర్చు ఎక్కువ అవుతుందనే భయంతో పనులు మొదలు పెట్టడం లేదని తెలుపుతూ తక్కువ ఖర్చులో ఇంటి నిర్మాణం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యి ఇల్లు నిర్మాణానికి స్తోమతలేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ పూర్తయిన, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తిగా స్వంత స్థలం లేని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మా5పాడుతూ... జిల్లాలో ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కాని వాటికి పనులు మొదలయ్యేలా అదిరే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరు అయిన ఇండ్లు నిర్మించుకోనట్లయితే ఇండ్లు రద్దు అవుతాయని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఖర్చు తగ్గే విధంగా ఇటుకలు తయారు చేసే యాజమాన్యాలకు లాభార్జితంతో కాకుండా తక్కువ ధరకు లబ్ధిదారుని అందించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత



**యాలాల్ నవంబర్ 13 ప్రజా జ్యోతి** అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని యాలల ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా పేర్ కంపల్లి నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టీఎస్,34,%ష్ర%3975 అనే ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. అక్కడికి వెళ్లి చూడగా పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు తీసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగిందని చెప్పారు. ఇసుక తరలిస్తున్న యజమానికి ఎలాంటి అనుమతి పత్రాలు లేవని అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు

## మెట్టుగూడ స్కైలాబ్ జంక్షన్ సిసి రోడ్డు పనులు తుది దశకు



**సికింద్రాబాద్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి ):** మెట్టుగూడ స్కైలాబ్ జంక్షన్ వద్ద జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రాసూరి సునీత తెలిపారు. కొత్త డ్రైనేజీ లైన్లు, నల్లా నీటి కనెక్షన్లు ఏర్పాటు చేయడం వలన పనులు కొంత ఆలస్యమైనప్పటికీ, ఇప్పుడు శరవేగంగా మిగిలిన పనులు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. మరో వారం రోజుల్లో పూర్తి చేయనున్న నేపథ్యంలో మెట్టుగూడ ప్రజలు సహకరించాలంటూ ఆమె విజ్ఞప్తి చేశారు.

## రిటైర్డ్ ఇంజనీర్ అరుణ్ కుమార్ కు నివాళులర్పించిన -మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 13(ప్రజా జ్యోతి):** వికారాబాద్ కు చెందిన రిటైర్డ్ ఇంజనీర్ అరుణ్ కుమార్ మరణించిన విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వారి ఇంటికి వెళ్లి మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, నాయకులు రాజరత్నం, అశోక్, సురేష్ తదితరులు ఉన్నారు.

## ఎంపీపీ బాలేశ్వర గుప్తా



**యాలాల్ నవంబర్ 13 ప్రజా జ్యోతి** .యాలల మండలంలో ఎంపీ ఓ గా యాదయ్య చేసిన సేవలు మరవలేనివని మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు. యాలాల మండలంలో ఎంపీవోగా పనిచేసిన గాలి యాదయ్య నాగర్ కర్నూల్ డిస్టిక్ బదిలీ అయ్యారు. దీని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శులు గురువారం యాలాల మండల పరిషత్ కార్యాలయంలో యాదయ్య సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ... ఎంపీఓగాగత మూడు సంవత్సరాలుగా యాదయ్య మండలంలోని అన్ని గ్రామాల్లో సేవలందించి మంచి పేరు సంపాదించుకున్నారని చెప్పారు. ఇకముందు కూడా ఎక్కడ పని చేసిన మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని బాలేశ్వర్ గుప్తా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటస్వామి, డిటి కిరణ్ కుమార్, హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, డైరెక్టర్ మొగులప్ప, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు వెంకటయ్య, కార్యదర్శి అంజయ్య గౌడ్ అక్కంపల్లి కార్యదర్శి కూకట్ కార్యదర్శి, పేరు కంపల్లి కార్యదర్శి వివిధ గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు